# జనరల్ సైన్స్

## జీవశాస్త్రం

**1.** కిందివాటిలో కిరణజన్య సంయోగయ క్రియలో ఉత్పన్నాలు ఏవి?

ఎ) పిండి పదార్థం  బి) నీటి అణువులు

సి) ఆక్సిజన్  డి) పైవన్నీ

**2.** కిందివాటిలో మెదడులో ఉండే వినాళగ్రంథి ఏది?

ఎ) అధివృక్క గ్రంథి  బి) పియూష గ్రంథి  సి) అవటు గ్రంథి  డి) పార్శ్వ అవటు గ్రంథి

**3.** శరీర 'సూక్ష్మ రక్షక భటులు' అని వేటిని పిలుస్తారు?

ఎ) న్యూట్రోఫిల్స్  బి) ఎసిడోఫిల్స్  సి) బేసోఫిల్స్  డి) ఎరిత్రోసైట్స్

**4.** నేల అంటుతొక్కడం ద్వారా శాఖీయ ప్రత్యుత్పత్తి జరుపుకునే మొక్కలకు ఉదాహరణలు ఏవి?

1) మల్లె 2) గులాబి 3) ద్రాక్ష

ఎ) 1, 2 మాత్రమే  బి) 2, 3 మాత్రమే

సి) 1, 3 మాత్రమే  డి) 1, 2, 3

**5.** మానవుల్లో జిగట విరేచనాలు (అమీబియాసిస్) కలుగజేసే ప్రోటోజోవన్ పరాన్న జీవి ఏది?

ఎ) ప్లాస్మోడియం వైవాక్స్  బి) అమీబా ప్రోటియస్

సి) ఎంటమీబా హిస్టలిటికా  డి) పారామీషియం

**6.** కిందివాటిలో ఏ రాజ్యానికి చెందిన జీవులు అత్యంత పురాతనమైనవి?

ఎ) మొనీరా  బి) ప్రొటిస్టా  సి) ఫంజి  డి) అనిమేలియా

**7.** పెరోటిడ్ గ్రంథి వాపు అనే లక్షణం ఏ వ్యాధిలో కనిపిస్తుంది?

ఎ) డిఫ్తీరియా  బి) కలరా  సి) గవద బిళ్లలు  డి) ఆటలమ్మ

**8.** సరిగ్గా నిల్వ చేయని వేరుశనగ కాయలపై పెరిగే శిలీంధ్రం ఏ విష పదార్థాన్ని ఉత్పత్తి చేస్తుంది?

ఎ) అమానిటిన్  బి) ఎప్లోటాక్సిన్  సి) ఎండోటాక్సిన్  డి) క్లోరెల్లిన్

**9.** ధాన్యం నిల్వ ఉంచిన ప్రదేశంలో సాధారణంగా ఎలాంటి కీటకనాశకాలను చల్లుతారు?

1) డి.డి.టి.  2) మలాథియాన్  3) ఎథిఫాన్

ఎ) 1, 2, 3  బి) 1, 2 మాత్రమే  సి) 2, 3 మాత్రమే  డి) 1, 3 మాత్రమే

**10.** గొర్రెల శరీరంపై పొడవుగా, బిరుసుగా, నిటారుగా ఉండే రోమాలనేమంటారు?

ఎ) ఉన్ని  బి) ఫ్లీస్  సి) ప్రాథమిక రోమాలు  డి) తృతీయ రోమాలు

**11.** హిమాలయాల్లో బరువులు మోయడానికి రక్షకదళం ఉపయోగించే 'మ్యూల్స్' అనే జీవాలు వేటి సంతానంగా చెప్పవచ్చు?

ఎ) మగ గాడిదకు, ఆడ గుర్రానికి పుట్టిన సంకర సంతానం

బి) మగ గుర్రానికి, ఆడ గాడిదకు పుట్టిన సంకర సంతానం

సి) మగ గాడిద ఉత్పరివర్తన సంతానం

డి) మగ గుర్రం ఉత్పరివర్తన సంతానం

**12.** కిందివాటిలో నాణ్యమైన పట్టు ఏది?

ఎ) మూంగా  బి) ఈరీ  సి) టసార్  డి) మల్బరీ

**13.** టసార్ పట్టు ఏ పట్టుపురుగు నుంచి లభిస్తుంది?

ఎ) థియోఫీలా రెలిజియోసా
బి) ఆంథీరియా పాంపియా
సి) అటాక్టస్ సింధియా
డి) బోంబాక్స్ మోరీ

**14.** ఏ ఆవరణ వ్యవస్థలోనైనా శక్తికి ప్రధాన ఆధారం ఏది?

ఎ) మొక్కలు
బి) సూర్యుడు
సి) మృత్తిక
డి) జంతువులు

**15.** టొబాకో మొక్కల్లో ఉండే హానికరమైన ఆల్కలాయిడ్ ఏది?

ఎ) నింబిన్
బి) నికోటిన్
సి) నియాసిన్
డి) కెఫీన్

**16.** 'పేలియోబోటనీ' అనే జీవశాస్త్ర శాఖ దేన్ని అధ్యయనం చేస్తుంది?

ఎ) ఆదిమమైన పుష్పించని మొక్కలు
బి) ఆదిమమైన పుష్పించే మొక్కలు
సి) శిలాజ రూపాలైన మొక్కలు
డి) పరాన్నజీవులుగా ఉన్న వృక్షోపవృక్షాలు

**17.** కింది వాక్యాల్లో ఫంజి జీవులకు సంబంధించి సరైన వాక్యమేది?

ఎ) ఫంజి జీవులన్నీ పరాన్నజీవులు
బి) ఫంజి జీవులన్నీ పూతికాహారులు
సి) ఫంజి జీవులన్నీ పరపోషితాలు
డి) ఫంజి జీవులన్నీ స్వయంపోషకాలు

**18.** 'డెండ్రోక్రోనాలజీ' అంటే ఏమిటి?

ఎ) వృద్ధి వలయాల ఆధారంగా మొక్కల వయసును నిర్ధారణ చేసే శాస్త్రం.
బి) మూలకేశాల ఆధారంగా మొక్కల వయసును నిర్ధారణ చేసే శాస్త్రం.
సి) ద్వితీయదారువులోని రసాయన పదార్థాల ఆధారంగా మొక్కల ఔషధ గుణాలను గణించే శాస్త్రం.
డి) మొక్కల పెరుగుదల, వాటిపై ఆవాసాల ప్రభావాన్ని గురించి అధ్యయనం చేసే శాస్త్రం.

**19.** కిందివాటిలో మురుగునీటిలో పెరిగే శైవలం ఏది?

ఎ) క్లొరెల్లా
బి) డయాటమ్స్
సి) పోలీసైఫోనియా
డి) ఎక్టోకార్పస్

**20.** మొక్కల్లో కాంతి అనువర్తన చలనం ఏ ఫైటో హార్మోన్ వల్ల కలుగుతుంది?

ఎ) ఎథిలీన్
బి) బ్రాసినోస్టిరాయిడ్లు
సి) జిబ్బరెల్లిన్లు
డి) ఆక్సిన్లు

**21.** కిందివాటిలో విటమిన్ ఏది?

ఎ) సిట్రిక్ ఆమ్లం
బి) ఫోలిక్ ఆమ్లం
సి) గ్లుటామిక్ ఆమ్లం
డి) లినోలినిక్ ఆమ్లం

**22.** బ్రెడ్ (రొట్టె) తయారీలో ఉపయోగపడే శిలీంధ్రమేది?

ఎ) ఈస్ట్
బి) బ్రెడ్‌మోల్డ్
సి) న్యూరోస్పొరా
డి) మష్రూమ్

**23.** 'బయోడీజిల్' అనే జీవ ఇంధనం కిందివాటిలో ఏ మొక్క నుంచి సంగ్రహించవచ్చు?

ఎ) దతూరా స్ట్రమోనియం
బి) దురంతా ప్లుమేరియే
సి) జట్రోఫా కర్‌కాస్
డి) అడతోడా వాసికా

**24.** హాన్‌సన్ వ్యాధి అని దేన్ని అంటారు?

ఎ) మలేరియా బి) ఎయిడ్స్ సి) పోలియో డి) కుష్టువ్యాధి

**25.** పోలియో వ్యాధికి ఓరల్ వాక్సీన్‌ను రూపొందించిన శాస్త్రవేత్త ఎవరు?

ఎ) ఆల్బర్ట్ సాబిన్ బి) లూయీ పాశ్చర్

సి) ఆల్బర్ట్ రూబిన్ డి) సెయింట్ లూయీస్

**26.** కిందివాటిలో అనృతఫలం లేదా మిథ్యాఫలం ఏది?

1) యాపిల్ 2) అనకార్డియం 3) మామిడి

ఎ) 1, 3 మాత్రమే బి) 2, 3 మాత్రమే

సి) 1, 2 మాత్రమే డి) 1, 2, 3

**27.** కిందివాటిలో ఆంత్రమూలంలో స్రవించే ఎంజైమ్‌లు ఏవి?

1) అమైలేజ్ 2) టయాలిన్ 3) లైపేజ్

ఎ) 1, 2 మాత్రమే బి) 2, 3 మాత్రమే

సి) 1, 3 మాత్రమే డి) 1, 2, 3

**28.** కిందివాటిలో ప్రొటీన్లు, కేలరీలు రెండింటి లోపం వల్ల కలిగే వ్యాధి ఏది?

ఎ) క్వాషియార్కర్ బి) మెరాస్మస్ సి) స్థూలకాయత్వం డి) బెరిబెరి

**29.** కిరణజన్య సంయోగక్రియ జరిగేటప్పుడు మొక్కలో ఏ భాగం వాతావరణం నుంచి కార్బన్‌డైఆక్సైడ్‌ను గ్రహిస్తుంది?

ఎ) మూలకేశాలు బి) పత్రపుచ్ఛాలు

సి) పత్రం నడిమి ఈనె డి) పత్రరంధ్రాలు

**30.** మొక్కలు, జంతువులు, సూక్ష్మజీవులన్నింటిలో శక్తి విడుదల కోసం సాధారణంగా వినియోగమయ్యే పదార్థం ఏది?

ఎ) గ్లూకోజ్ బి) లాక్టిక్ యాసిడ్ సి) స్టార్చ్ డి) సుక్రోజ్

**31.** మనం పీల్చే గాలి రక్తంలోకి చేరడానికి ప్రయాణించే సరైన క్రమం కిందివాటిలో ఏది?

ఎ) నాశికారంధ్రాలు → గ్రసని → శ్వాసనాళం → ఊపిరి తిత్తులు → వాయుగోణులు

బి) నాశికారంధ్రాలు → శ్వాసనాళం → గ్రసని → ఊపిరితిత్తులు → వాయుగోణులు

సి) నాశికారంధ్రాలు → శ్వాసనాళం → గ్రసని → వాయుగోణులు → ఊపిరితిత్తులు

డి) నాశికారంధ్రాలు → గ్రసని → శ్వాసనాళం → వాయుగోణులు → ఊపిరితిత్తులు

**32.** కిందివాటిలో మొక్కల్లో స్రావాలుగా చెప్పదగినవి ఏవి?

1) లేటెక్స్ 2) రెసిన్లు 3) జిగురులు

ఎ) 1, 2, 3 బి) 2, 3 మాత్రమే సి) 1, 3 మాత్రమే డి) 1, 2 మాత్రమే

**33.** హృదయ స్పందనను కొలవడానికి ఉపయోగించే స్టెతస్కోపును కనుకున్న శాస్త్రవేత్త ఎవరు?

ఎ) రెని లెన్నెక్ బి) రెని డెకార్టె సి) విలియం హార్వే డి) డావెన్సీ

**34.** సంవృత రక్త ప్రసరణ వ్యవస్థ కలిగిన జీవులేవి?

1) బొద్దింక 2) వానపాము 3) ఆక్టోపస్

ఎ) 1, 2 మాత్రమే బి) 2, 3 మాత్రమే

సి) 1, 3 మాత్రమే డి) 1, 2, 3

**35.** రక్తం గడ్డకట్టిన తర్వాత మిగిలిన గడ్డిపసుపు రంగు ద్రవాన్ని ........... అంటారు.

ఎ) ప్లాస్మా బి) సీరం సి) త్రాంబిన్ డి) ఫైబ్రిన్

**36.** పత్రాల నుంచి నీరు ఆవిరి రూపంలో బయటకు రావడాన్ని ఏమంటారు?

ఎ) బాష్పోత్సేకం బి) బాష్పోత్సాహం సి) బిందుస్రావం డి) నీటి స్థానాంతరణ

**37.** తలసీమియా అనేది ఒక .............

ఎ) వంశపారంపర్యంగా వచ్చే తల సంబంధ వ్యాధి

బి) వంశపారంపర్యంగా వచ్చే రక్త సంబంధ వ్యాధి

సి) వంశపారంపర్యంగా వచ్చే లైంగిక వ్యాధి

డి) రక్త సంబంధ కేన్సర్

**38.** 'మాల్ఫీజియన్ నాళికలు' ఏ జీవుల్లో విసర్జక అవయవాలుగా పనిచేస్తాయి?

ఎ) మొలస్కా బి) అనెలిడా సి) ఇఖైనోడర్మేటా డి) ఆర్థ్రోపొడా

**39.** శ్వాసక్రియను ఒక విచ్ఛిన్నక్రియగా పేర్కొంటారు. ఎందుకంటే ....

ఎ) సంక్లిష్ట ఆహార పదార్థాల సంశ్లేషణం కాంతి విచ్ఛిత్తి ద్వారా జరుగుతుంది.

బి) సంక్లిష్ట ఆహార పదార్థాలు విచ్ఛిన్నం అవుతాయి.

సి) కాంతి సమక్షంలో నీరు విచ్ఛిన్నం చెంది, ఆక్సిజన్‌ను విడుదల చేస్తుంది.

డి) సంక్లిష్ట ఆహార పదార్థాల సంశ్లేషణం నీటి అణువు విచ్ఛిత్తి వల్ల జరుగుతుంది.

**40.** కీటకనాశినిగా ఉపయోగపడే పైరిత్రాయిడ్స్ అనే ఆల్కలాయిడ్ ఏ మొక్క నుంచి లభిస్తుంది?

ఎ) వేప బి) గంజాయి సి) ఉమ్మెత్త డి) గడ్డిచామంతి

**జవాబులు**

1–డి; 2–బి; 3–ఎ; 4–డి; 5–సి; 6–ఎ; 7–సి; 8–బి; 9–బి; 10–సి; 11–ఎ; 12–డి; 13–బి; 14–బి; 15–బి; 16–సి; 17–సి; 18–ఎ; 19–ఎ; 20–డి; 21–బి; 22–ఎ; 23–సి; 24–డి; 25–ఎ; 26–సి; 27–సి; 28–బి; 29–డి; 30–డి; 31–ఎ; 32–ఎ; 33–ఎ; 34–బి; 35–బి; 36–ఎ; 37–బి; 38–డి; 39–బి; 40–డి.

రచయిత: **కొర్లాం సాయివెంకటేష్**

www.eenadupratibha.net